క్లుప్తంగా

వితరణ



పానకం పంపిణీ చేస్తున్న ప్రభు, తదితరులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి వాసవీక్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు షరాబు శివనాథప్రభు ఆధ్వర్యాన శ్రీ రామనవమి సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీ కోదండ రామాలయంలో భక్తులకు పానకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని మాధురి మెడికల్స్ వద్ద మానుకోట మధు, మంగతాయారు దంపతులు స్థానికులకు పానకాలు, పులిహోర ప్రసాదాలను అందజేశారు.

వలసకూలీలకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న కొండయ్య

మధిర: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో ప్రముఖ సంఘ సేవకులు లంకా కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతదుస్తుల సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. దాతల నుంచి సేకరించిన పాత దుస్తులను కొండయ్య నివాసంలో ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు అందజేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

గొత్తికోయ పిల్లలకు విద్యాసామగ్రి, పౌష్టికాహారం..



పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

ఏన్కూరు: మండలపరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామంలో గొత్తికోయ పిల్లలకు విద్యుత్ శాఖ డీఈ చుంచు రామకృష్ణ ఆదివారం పౌష్టికాహారం, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ కేఎస్ రామారావు, పూసం నీరజ, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, వినోద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



మందులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

బోనకల్: బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, బొమ్మినేని కొండల్‌రావు, ఏలూరి పూర్ణచంద్, ప్రసాద్‌రావు, ఆకెన పవన్ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కొణిజర్ల: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకులు షేక్ ఖాసీమ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని సింగరాయపాలెంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకపు గిరిజనులపై బూటకపు ఎన్‌కౌంటర్‌లు చేస్తున్నారన్నారు. అడవుల నుంచి ఆదివాసీలను ఖాళీ చేయించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. ఈ సమావేశంలో బాణోత్ కిషన్, ఆంగోత్ బాషా, భూక్యా శంకర్, గడ్డం ఉదయ్, బాబు, ఉపేందర్, నరేష్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

రాముని దోసిట హరినీలాలుగా.. సీత గుప్పిట సిరిమల్లికలుగా..



సత్తుపల్లిరూరల్: రేజర్ల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో...

అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

శ్రీ సీతారాముల కల్యాణం రమణీయం.. కమణీయంగా సాగింది. ఆదివారం వాడవాడలా వేసిన పందిళ్లలో అర్చకుల వేద మంత్రోచ్ఛరణల నడుమ రాములోరి కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు పానకం, పులిహోర, అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామ పురవీధులగుండా స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాలు, కోలాటాలతో ఊరేగింపు ఘనంగా సాగింది.

– సాక్షి నెట్‌వర్క్



మంగళసూత్రాన్ని చూపిస్తూ..



మధిర: మధిర టీచర్స్ కాలనీలో..



వైరారూరల్: కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకుడు



వైరా: వైరా పట్టణంలో..



కారేపల్లిలో..



తల్లాడ: హనుమత్ పద్మావతి ఆలయంలో..



పినపాకలో అన్నదానం



చింతకాని: మత్కేపల్లిలో..



పెనుబల్లి : కోదండరామాలయంలో..



వేంసూరు: అడసర్లపాడులో..



ఎర్రుపాలెంలో..



ముదిగొండ: వల్లభిలో..



కొణిజర్లలో..



కల్లూరు: దాసాంజనేయ స్వామి ఆలయంలో..





ఏన్కూరులో.., సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడి వేషధారణలో..





బోనకల్: ముష్టికుంట్లలో కల్యాణం, ఎదుర్కోలు ఉత్సవం

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



సత్తుపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



ముదిగొండలో..



తల్లాడలో..



కల్లూరులో..



పెనుబల్లిలో..

సత్తుపల్లి: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేజర్లలో పార్టీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాలి శివకృష్ణల ఆధ్వర్యాన పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయకులు సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణస్వామి, వసంతరావు, నాగస్వామి, నరేష్ పాల్గొన్నారు.

ముదిగొండ: ప్రజాసమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు మండలకేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాటం చేయాలన్నారు. నాయకులు యరబోలు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, సంతోష్‌రెడ్డి, కిరణ్, రంగయ్య, గోవర్ధన్‌రెడ్డి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈవీ రమేష్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు చల్లా నాగులు, సంగీతం సాయిచంద్, రాయల రమేష్, చల్లా రాము, బాలాజీ నాయక్, పెరికె కిరణ్, చల్లా నరేష్, సమ్మెట రాంబాబు, అన్నవరపు సత్యనారాయణ, కటికి నరసింహారావు కృష్ణ ఉన్నారు.

కల్లూరు: కల్లూరు పట్టణంలో బీజేపీ మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఈవీ రమేష్, కూసంపూడి రవీంద్రలు మాట్లాడుతూ.. ప్రజల్లో బీజేపీకి ఆదరణ పెరిగిందన్నారు. నాయకులు గుండపనేని అనీల్‌కుమార్, తుమ్మలపూడి పుల్లారావు, మండవ వెంకట్రావిఎరెడ్డి, జాలా అప్పారావు, పానుగంటి కృష్ణ, భీమరాజు, బానోత్ రామకృష్ణ, బానోత్ రాజకుమార్, పోట్రు వీరభద్రం, శీలం వెంకటమ్మ, మల్లాది బసవయ్య, కామిశెట్టి రంగారావు, గుమ్మా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి మధుసూదన్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, ఆచంటి నాగస్వామి, ఓరుగంటి రాము, మహేష్, నాగుబండి వెంకటేశ్వరరావు, కొణకళ్ల వెంకటస్వామి, కోట సుధాకర్, చెక్కిలాల మంగీశ్వరరావు, కారుమంచి రమేష్, మడకం శివకృష్ణ పాల్గొన్నారు.

మతాల పేరిట దాడులను ఖండించాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కల్లూరు: మనుషులు పరమత సహనం కలిగి ఉండాలని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ.పి.ఎనోష్‌కుమార్ అన్నారు. ఆదివారం కల్లూరులో టీజీఎం వర్షిప్ సెంటర్‌లో 'రన్ ఫర్ జీసెస్' కార్యక్రమ పోస్టర్లను ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మాల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మాసి బాలరాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 19 న జరిగే 'రన్ ఫర్ జీసెస్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మతాల పేరిట జరగుతున్న దాడులు, అరాచకాలు ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మీడియాసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్‌రాజు, మండల అధ్యక్షులు ఎబినేజర్, సంజీవరావు, జాస్పరం జ్యోతి, దయాకర్, మహేష్, తీమోతి, సుందర్‌రాజు, జీవన్‌కుమార్, రాజశేఖర్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభం



మధిర: మధిర సమీపంలోని ఆత్కూరు బైపాస్ రోడ్డు నుంచి పిల్లిగుట్టకు వెళ్లే రోడ్డులో విద్యుత్ స్తంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. రోడ్డు మధ్యలో స్తంభం ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అటుగా వెళ్లే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా మహాసభను విజయవంతం చేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: ఈ నెల 13న వైరాలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజనల్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఓబీ ఆపరేటర్ల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, రవికుమార్, మురళీకృష్ణ, రామకృష్ణ, వెంకట్రావ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యర్రా శ్రీకాంత్ మృతి తీరనిలోటు

సత్తుపల్లిటౌన్: సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్ మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు శ్రీకాంత్ మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, జిల్లా నాయకులు మోరంపూడి పాండు, శ్రీను, రావుల రాజబాబు, జ్యోతి, రఘుపతిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: శ్రీకాంత్ మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు శ్రీకాంత్ మృతికి సంతాపంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. రజక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, నాయకులు మోత్కూరి వెంకటేశ్వరరావు, లింగాల దానయ్య, జోనెబోయిన అంజయ్య, తాళ్లపల్లి విజయ, తాతా పద్మ, చింతపల్లి ప్రసాద్, కాటయ్య నాయకులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

తొమ్మిదేళ్లుగా ఎదురుచూపులు..

బుగ్గవాగు చెక్‌డ్యాం

భూ నిర్వాసితులకు అందని పరిహారం

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం
- ఆందోళనలో అన్నదాతలు



గేటు కారేపల్లి వద్ద బుగ్గవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం



కరకట్ట ఏర్పాటుతో కోల్పోయిన సాగుభూములు

కారేపల్లి: మండలంలోని గేటుకారేపల్లి బుగ్గవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం భూ నిర్వాసితుల ఆవేదన అరణ్యరోదనగా మారింది. ఏళ్లు గడుస్తున్నా భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. తొమ్మిదేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న నిర్వాసితులకు నిరాశే మిగిలింది. మా భూములకు పరిహారం ఇవ్వండి మహాప్రభో! అని ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపానపోలేదని భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిహారం లేక.. రైతుబంధు రాక..

గేటుకారేపల్లి వద్ద బుగ్గవాగుపై 2016లో చెక్‌డ్యాం నిర్మాణంతోపాటు, కాల్వలు, కరకట్ట నిర్మాణాలకు గేటుకారేపల్లి గ్రామంతో పాటు, విశ్వనాథపల్లి గ్రామలకు చెందిన 76 మంది రైతుల నుంచి 41.37 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఎకరాకి రూ.7 లక్షల చొప్పున రూ. 3.11 లక్షల పరిహారాన్ని భూసేకరణ చేపట్టిన తక్షణమే పంపిణీ చేస్తామని అధికారులు రైతులను హామీ ఇచ్చి, ఒప్పించి మరీ భూములను తీసుకున్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. భూసేకరణ చేపట్టడంతో తమకు పరిహారం రాకపోగా, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు (ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసా)ను సైతం నిలిపివేశారని.. అటు పరిహారం రాక, ఇటు రైతుభరోసా రాక ఆర్థికంగా చితికిపోయామని, భూములిచ్చి కుటుంబం పస్తులుండాల్సిన దుస్థితి వచ్చిందని నిర్వాసిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిహారం అందించాలని భూ నిర్వాసితులు వేడుకుంటున్నారు.

ఆందోళనలకు దిగుతాం..



ఇటు భూములు కోల్పోయి, అటు పరిహారం లేక నానా అవస్థలు పడుతున్నాం. రైతుభరోసాను సైతం ప్రభుత్వం నిలిపివేసింది. దీనికి తోడు ఎకరానికి రూ.7 లక్షలు మాత్రమే ప్రకటించింది. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం మా భూములు ఎకరానికి రూ.30 లక్షలు పలుకుతోంది. మేము అన్ని విధాలుగా నష్టపోయాం. ఇప్పటికైనా న్యాయం చేయకుంటే ఆందోళనలకు దిగుతాం.

– సాయిన్ని సైదయ్య, భూనిర్వాసితుడు, గేటుకారేపల్లి

మా గోడు పట్టించుకోవట్లేదు..



తొమ్మిదేళ్లుగా మాగోడు ఎవరు పట్టించుకోవట్లేదు. మా భూములు లాక్కొని చెక్‌డ్యాం నిర్మించారు. పరిహారం చెల్లించకుండా సన్నకారు రైతులమైన మమ్ముల్ని హరిగోస పెడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ముందు ఎన్ని సార్లు మాగోడు చెప్పుకున్నా పట్టించుకోట్లేదు. ఇప్పటికైనా రైతులపై కనికరం చూయించాలి. పరిహారం చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలి.

– తమ్మినేని ముత్తయ్య, విశ్వనాథపల్లి